ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.16.12.2024 సమయం.1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు లగచెర్ల ఘటన, తదితర అంశాలపై నినాదాలు, గందరగోళం సృష్టించడంతో సభ రేపటికి వాయిదా పడింది.
2. తెలంగాణ అప్పులపై తప్పుడు సమాచారం ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై - బి.ఆర్.ఎస్ శాసనసభా పక్షం ఇచ్చిన సభా మర్యాదల తీర్మానాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ తిరస్కరించారు.
3. లగచెర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అణచివేసిన ఘటనకు నిరసనగా రేపు ఉదయం బి.ఆర్.ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనుంది.
4. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిటెన్షన్ విధానాన్ని సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి రాజనర్సింహ తెలిపారు.

ADJOURN

రాష్ట్ర శాసనసభలో బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.ఏలు లగచెర్ల ఘటనతో పాటు, పలు అంశాలపై నినాదాలు, గందరగోళం సృష్టించడంతో సభ రేపటికి వాయిదా పడింది. ఆ పార్టీ సభ్యుల ప్రవర్తన పట్ల స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఈ సభ్యులు సభా గౌరవ మర్యాదలను పాటించడం లేదని విమర్శించారు. బి.ఆర్.ఎస్ ఎమ్.ఎల్.ఏల నుంచి ప్లకార్డులు తీసుకోవలసిందిగా మార్షల్స్ కు సూచించారు. ప్లకార్డులను అప్పగిస్తేనే మాట్లాడేందుకు అవకాశం ఇస్తానని వారికి షరతు పెట్టారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాలు, నిరసనల మధ్య సభ రేపటికి వాయిదా పడింది.

DESK

BRS

తెలంగాణ అప్పులపై తప్పుడు సమాచారం ఇచ్చి బి.ఆర్.ఎస్ పాలన ప్రతిష్టను దిగజార్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కపై సభా మర్యాదల తీర్మానం ప్రవేశపెట్టేందుకు అనుమతించాలని బి.ఆర్.ఎస్ శాసనసభా పక్షం స్పీకర్ గడ్డం ప్రసాద్ కు విజ్ఞప్తి చేసింది. వికారాబాద్ జిల్లా లగచెర్లలో ఫార్మా విలేజ్ కి తమ భూములను తీసుకుంటున్నందుకు నిరసన తెలిపినందుకు రైతులను అరెస్టు చేయడంపై బి.ఆర్.ఎస్ పార్టీ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని కూడా స్పీకర్ నిరాకరించారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ కాలంలో అప్పులను ఆర్.బి.ఐ 3 లక్షల 89 వేల కోట్ల రూపాయలుగా పేర్కొనగా, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం భూతద్దంలో ఏడు లక్షల కోట్లగా చూపిస్తోందని విమర్శించారు. అనంతరం బి.ఆర్.ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విలేకర్లతో మాట్లాడుతూ... ప్రభుత్వం అసెంబ్లీలో ఖచ్చితమైన అప్పుల సంఖ్యను సమర్పించాలని లేదా అప్పులపై సభా మర్యాదల తీర్మానాన్ని అనుమతించాలని డిమాండ్ చేశారు.

DESK

PROTEST

వికారాబాద్ జిల్లా లగచెర్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అమానుషనీయంగా అణచివేసినందుకు నిరసనగా రేపు ఉదయం 11 గంటలకు బి.ఆర్.ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలుపుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అక్రమ కేసుల్లో ఇరికిస్తూ, వారిని థర్డ్ డిగ్రీ హింసలకు గురి చేస్తోందని, చేతులకు సంకెళ్లేస్తున్నదని ఆరోపించింది. రైతులపై కేసులను తక్షణమే తొలగించి, వారిని విడిపించాలని డిమాండ్ చేసింది. తమ నిరసన ప్రదర్శనలో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాల వద్ద పిటీషన్లు సమర్పించనున్నట్లు తెలిపింది.

PN

PONGULETI

రాష్ట్రంలో ఏ జిల్లాను రద్దు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శాసనమండలిలో ఆయన మాట్లాడుతూ... ఇప్పుడున్న ఏ ఒక్క జిల్లాను రద్దు చేసే యోచన లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు తరచూ నిధుల కోసం కేంద్రాన్ని అడగవలసి వస్తోందని, ఆ నిధులు ఎప్పుడూ కూడా సమయానికి రావని అన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో పరిమితంగా నిధులు అందుకోవడం జరిగిందని అంటూ శ్రీనివాసరెడ్డి తమ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

DESK

BILLS

శాసనసభలో గ్రామ పంచాయితీలు, మండల, జిల్లా పరిషత్ కు సంబంధించిన బిల్లులపై గందరగోళం చెలరేగింది. పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రమే ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తూ, నిధుల కొరతతో బాధపడుతున్న సర్పంచ్ లను పట్టించుకోవడం లేదని బి.ఆర్.ఎస్ సభ్యులు హరీష్ రావు ఆరోపించడంతో ఈ గందరగోళం జరిగింది. ఈ రోజు రెండవ రోజున సమావేశాలు ప్రారంభమైన తరువాత ఈ అంశాన్ని ప్రశ్నోత్తరాల సమయంలో చేపట్టినప్పుడు, అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చెలరేగింది. దీంతో పంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది నుంచి జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ బి.ఆర్.ఎస్

సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ సంవత్సరం నవంబర్ వరకు రాష్ట్రంలో సర్పంచ్ లకు 691 కోట్ల 93 లక్ష రూపాయలు బకాయి వున్నట్లు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈ సొమ్మును ప్రభుత్వం త్వరలోనే చెల్లిస్తుందని చెప్పారు. తమ నిధులు విడుదల జాప్యం అవుతున్నందుకు సర్పంచ్ లు నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని హరీష్ రావు అన్నారు.

MSL

SRIDHAR BABU

రాష్ట్రంలో పరిశ్రమలకు కేటాయించిన భూములను సద్వినియోగం చేసుకోకుండా, వాటిని మరొక రకంగా వాడుకుంటున్న విషయాన్ని నిర్ధారించేందుకు ప్రభుత్వం ముగ్గురు అధికారుల కమిటీని ఏర్పాటు చేసిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శాసనసభకు తెలిపారు. ఈ కమిటీకి పరిశ్రమల శాఖ డైరెక్టర్ మల్సూన్ నాయకత్వం వహిస్తుండగా, తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఇంకొక కార్పొరేషన్ అధికారి సభ్యులుగా వున్నారు. ఈ కమిటీ వచ్చే ఫిబ్రవరిలోగా తమ నివేదికను సమర్పిస్తుంది. ప్రభుత్వం కేటాయించిన భూములను సద్వినియోగం చేసుకోని పరిశ్రమలపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నోత్తరాల సమయంలో బి.జె.పి. సభ్యుడు వెంకట రమణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు.

SDP

OU

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిటెన్షన్ విధానాన్ని సడలించాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈరోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్.ఐ.ఎమ్ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా... రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ విషయం తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎన్నో ఏళ్లుగా డిటెన్షన్ విధానం వుందని, 2020-21, 2022-23 విద్యా

సంవత్సరాల్లో కోవిడ్ మూలంగా విద్యార్థులపై ఈ విధానం మినహాయించి, 2023-24 సంవత్సరం నుంచి మళ్ళీ అమలు చేసినట్లు రాజనర్సింహ వివరించారు.

శంకర్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూ ఇటీవల కాలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఏడుగురు సభ్యులకు ఈ రోజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజు చెక్కు రూపంలో రివార్డు నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ 2023-2024 కాలంలో లొంగిపోయిన 26 మంది సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం ఇప్పటికే అందజేయడం జరిగిందని తెలిపారు.

పిటిసి భద్రాద్రి కొత్తగూడెం

COLD WAVE

తెలంగాణలో చలి తీవ్రత కొనసాగుతోంది. 27 జిల్లాల్లో కనీస ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదవుతున్నాయి. హైదరాబాద్ లో ఉదయం పూట ఉష్ణోగ్రతలు 9.7 డిగ్రీలుగా నమోదవుతున్నట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సొసైటీ తెలిపింది. నిర్మల్, అదిలాబాద్ ల్లో కనీస ఉష్ణోగ్రతలు 6.3గా నమోదయ్యాయి. సంగారెడ్డిలో 6.6, రంగారెడ్డి, వికారాబాద్, కొమరం భీం, అసిఫాబాద్ జిల్లాల్లో 6.7, సిద్ధిపేట్, కామారెడ్డి జిల్లాల్లో 6.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

PN

ఆసిఫాబాద్ జిల్లా

ఆసిఫాబాద్ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయాయి. చలి గాలులు ఉష్ణోగ్రతలు తగ్గడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని 12 మండలాల్లో ఈ రోజు ఉష్ణోగ్రత అత్యల్పంగా నమోదు కావడం, రానున్న మూడు రోజుల్లో మరింతగా ఉష్ణోగ్రతలు తగ్గనున్నాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.

పిటిసి అసిఫాబాద్

జనగామ

అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్  కోరారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ ను  పరిశీలించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

పిటిసి జనగామ

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈనెల 20 నుంచి హైదరాబాద్ లోని హైటెక్స్ లో  మెగా ప్రాపెర్టీ ఎక్స్పో ను నిర్వహిస్తుంది. మూడు రోజులు జరిగే ఈ ప్రదర్శనలో 50 మంది పెద్ద నిర్మాణ సంస్థలు పాల్గొంటున్నట్లు బ్యాంకు ఒక ప్రకటనలో పేర్కొంది. ఇంటి రుణాలకోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ బ్యాంకు అధికారులు కోరారు.

ఎమ్.ఎస్.ఎల్

కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో  ముఖ్యమంత్రి కప్ 2024 జిల్లా స్థాయి పోటీలను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కప్ 2024 సందర్భంగా జిల్లాలో గ్రామీణ, మండల స్థాయిల్లో క్రీడా పోటీలను ఈ రోజు నుండి ఈ నెల 21 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పిటిసి రాజన్న సిరిసిల్ల

**ADJOURN:** The Telangana Assembly session was adjourned for the day due to the disruptive slogan shouting by Bharat Rashtra Samithi (BRS) MLAs on various issues including Lagacherla incident. Speaker Gaddam Prasad Kumar expressed dissatisfaction with the conduct of the members, noting that they were not upholding the dignity of the House. In response, he instructed the marshals to collect the placards from the BRS MLAs. The Speaker further stated that he would allow members to speak on the condition that they surrender their placards. Amid the continued protests and slogan shouting by the opposition party MLAs, the House was adjourned. DESK 8

**PONGULETI:** State Revenue Minister Ponguleti Srinivas Reddy clarified that the state government has no plans to abolish any districts. Speaking in the legislative council, the mi.nister stated that the government has no intention of abolishing the existing districts. The minister also mentioned that State governments often approach the Centre for funds, but the funds are not always forthcoming. He pointed out the limited funds received during the previous BRS rule and assured that this government is dedicated to serving poor and their welfare. DESK 7

**BILLS:** Clearance of pending bills to Gram Panchayats, Mandal and Zilla Parishads rocked Telangana Legislative Assembly today with Bharat Rashtra Samtihi party member Harish Rao alleging that Government released dues pertaining to "big contractors" and ignored sarpanches who are facing acute crisis for want of funds. The second day of third Legislative Assembly resumed today after it was adjourned Monday last. The issue which figured during Question Hour in the House resulted in heated arguments between Treasury and Opposition Benches. The main Opposition BRS staged a walk out in protest accusing government of dilly dallying on release of funds to gram panchayats one year after assuming charge. The issue started with Panchayat Raj Minister Danasari Anasuya alias Seethakka claiming that a total of 691.93 crore rupees was due to be paid to sarpanches in State up to November this year and added Government was taking steps to repay amounts soon. Rao alleged that government was unrelenting in spite

of sarpanches calling for a protest against the delays in release of funds. He claimed that previous BRS Government released 275 crore rupees every month to gram panchayats. MSL 15

**PROTEST:** The BRS will hold State-wide protests at 11 am tomorrow, against the Congress government's tyrannical, inhuman and oppressive treatment of Lagacherla farmers of Vikarabad district. The party alleged Congress government with filing illegal cases, applying third-degree methods, detaining farmers, and even handcuffing them. The party demanded immediate withdrawal of cases and release of the detained farmers. As part of the protest, petitions will be submitted at Dr BR Ambedkar statues in all constituencies, highlighting alleged injustice and demanding for accountability from Congress government. PN 8

**BRS:** The BRS Legislative Party today requested Speaker Gaddam Prasad to allow a privilege motion against Deputy Chief Minister and Finance Minister Mallu Bhatti Vikramarka for presenting misleading data on Telangana's debt and tarnishing the reputation of the previous BRS government. The party also moved an adjournment motion demanding for discussion on the arrest of farmers who opposed acquisition of their farm lands for the Pharma Village at Lagacherla in Vikarabad district, which was rejected, amid protests from the opposition benches. The BRS legislators charged the Congress government with inflating debt figures to Rs 7 lakh crore, contrary to the Reserve Bank of India's (RBI) report citing the outstanding liabilities as 3.89 lakh crore rupees. Speaking to media persons later, Rama Rao demanded that the government present accurate debt figures in the Assembly or allow the privilege motion for debate. DESK 12

**SRIDHAR BABU:** State Industries and IT Minister Sridhar Babu told the Telangana Legislative Assembly that the government had constituted a three-member official committee to check whether the industries that were allotted lands are utilising them for the intended purposes or whether they are diverted for other uses. The three-member committee, headed by Industries Director Malsur, has

Telangana Industrial Infrastructure Corporation (TGIIC) Executive Director and another official from the corporation as members. It has been asked to submit its report before February. The Minister was replying to a query on TGIIC raised by BJP member Venkata Ramana Reddy during Question Hour that what action the government has initiated on the industries which were allotted land by the government but not utilised by them. SDP 11

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka today announced that notifications for job vacancies will be released as per the job calendar. Speaking in State legislative council, Deputy Chief Minister emphasized that State is conducting exams in a transparent manner, without any paper leaks or malpractice. He assured that job calendar which outlines filling of vacancies will be followed in a phased manner and all vacant posts will be filled accordingly.PTC/HYD 6

**COLD WAVE:** Telangana continues to record chilly temperatures with temperatures plummeting across the State. In 27 districts minimum temperatures recorded was below 10°C. Hyderabad experienced a chilly morning with the mercury dropping to 9.7°C, as per data from the Telangana Development Planning Society. The lowest temperatures in the State were recorded in Nirmal and Adilabad, where the minimum touched 6.3°C. Sangareddy recorded 6.6°C, while Rangareddy, Vikarabad, and Kumaram Bheem Asifabad reported 6.7°C. Siddipet and Kamareddy also recorded 6.9°C. PN 8

**CONSTITUTION:** The Rajya Sabha today began a special discussion on the glorious journey of 75 years of the Constitution of India with Union Finance Minister Nirmala Sitharaman leading the charge from the treasury bench to target the opposition on issues of freedom of expression and protecting the Constitution. Initiating the discussion, she cited the then Congress government's decision to jail famous lyricist Majrooh Sultanpuri and veteran actor Balraj Sahni for criticizing the rule in 1949. The Minister also listed the books and films banned during the opposition rule to slam the Congress. Sitharaman alleged that Congress brazenly kept amending the Constitution to help a family and protect those in power instead

of strengthening democracy. She also targeted Congress party for imposing emergency in the Country . NSD 11

**TIGER:** A tiger was sighted in the forests and agriculture fields of Hudkili village in Sirpur (T) mandal of Asifabad district triggering panic among villagers today. Locals said that a tiger was moving in farms sometimes, affecting agriculture activities. They requested the forest officials to take steps to prevent human loss and to divert to track movement of the tiger. Forest officials said that a female tiger from the Tadoba Andhari Tiger Reserve might have drifted towards the forests of Sirpur (T). They requested the villagers not to enter farms till 10 am and leave fields by 4 pm. PTC/KAF 8

**VIJAY DIWAS:** President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar, Prime Minister Narendra Modi, and Defense Minister Rajnath Singh today paid tribute to the valiant soldiers of the 1971 war on the occasion of Vijay Diwas. As part 'Vijay Diwas' celebrations to commemorate 53rd anniversary of India's victory a solemn wreath laying ceremony was organised at Veerula Sainik Smarak near General KV Krishna Rao Parade Ground in Secunderabad. The wreath laying ceremony was organised to commemorate India's military triumphs and the bravery of its Armed forces as well as pay tribute to the brave soldiers who sacrificed their lives for the country.Veterans, students of Army Public Schools, soldiers and senior Armed forces participated in the ceremony. NSD/ PN 10

**OU:** State Government has decided in principle to relax detention system in Osmania University for the current academic year. State Health Minister C. Damodar Rajanarsimha made the announcement during the Question Hour in the Telangana Legislative Assembly. responding to a request made by MIM floor leader Akbaruddin Owaisi. The Minister said that the detention system in Osmania University was in place from ages and students were exempted from detention

rules from the academic year 2020-21 to 2022-23 due to Covid-19 pandemic and the system resumed from the academic year 2023-24. SHANKAR 8

**HEADLINES**

1. The Telangana Assembly session was adjourned for the day due to the disruptive slogan shouting by Bharat Rashtra Samithi MLAs on various issues including Lagacherla incident.
2. The BRS Legislative Party urged Speaker Gaddam Prasad to allow a privilege motion against Deputy Chief Minister and Finance Minister Mallu Bhatti Vikramarka for presenting misleading data on Telangana's debt.
3. The BRS will hold State-wide protests tomorrow, against the Congress government's tyrannical, inhuman and oppressive treatment of Lagacherla farmers of Vikarabad district.
4. State Government decides in principle to relax detention system in Osmania University for the current academic year.

**ORDER** - ADJOURN – BRS – PROTEST – BHATTI - PONGULETI

**BREAK** BILLS – SRIDHAR BABU – OU - CONSTITUTION - COLD WAVE – VIJAY DIWAS - TIGER – OTHER ITEMS IF ANY...